క్లుప్తంగా

పూజల్లో పాల్గొన్న వెంకటేష్



చీరాల అర్బన్: పట్టణంలోని సంతబజారులో బ్రహ్మంగారి చెట్టు వద్ద గల భద్రావతి సమేత భావనారుషి స్వామి వారి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన పూజా కార్యక్రమాలలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ పాల్గొన్నారు. దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, దాసరి శారద, చిలుకోటి శ్రీనివాసరావు, ప్రసాద్, పి.వెంకటేశ్వరరావు, వి.సాంబ శివరావు, అవ్వారు పోలయ్య, గంజి శ్రీనివాస రావు, దేవాదాయశాఖ ఈఓ జీవీఎల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జెండా ఎగరేద్దాం



జే.పంగులూరు: ప్రతి ఒక్కరం కష్టపడి పనిచేసి అద్దంకిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేద్దాం అని వైఎస్సార్ సీపీ నాయకుడు పానెం నరసింహా రెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పంగులూరు వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇన్‌చార్జ్ చిన హనిమిరెడ్డికి అందరు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరికి మేము అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. రాబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరం కష్టపడి పనిచేసి, అద్దంకి నుంచి అత్యధిక మేజార్టీతో చిన హనిమిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పబ్లిసిటీ వింగ్ రాజీవ్‌రెడ్డి , నాయకులు పానెం శ్రీనివాస రెడ్డి, ఎంపీపీ తేళ్ల నాగమ్మ, 21 గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

స్త్రీ స్వేచ్ఛ కోసం పరితపించిన మహా రచయిత చలం




అద్దంకి రూరల్: మహారచయిత చలం స్త్రీ స్వేచ్ఛ కోసం పరితపించారని సినీ సాహిత్య విశ్లేషకుడు ఆర్‌వీ రాఘవరావు అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక కాళికా సమేత కమఠేశ్వరస్వామి దేవస్థానంలో సృజన సాహిత్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అద్దంకి లేవీ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాఘవ రావు గుడిపాటి వెంకటాచలం జీవితాన్ని-జీవితం నేపథ్యంలో చలం సాహిత్యాన్ని విశ్లేషించారు. సాహిత్యవేత్త కథకులు ఇలపావులూరి శేషతల్పశాయి ఆరుద్ర జీవితాన్ని సాహిత్యాన్ని పరిచయం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సృజన కవి సమ్మేళనం నిర్వహించారు. వీరవల్లి రుద్రయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. యు. దేవపాలన, గాడేపల్లి దివాకరదత్తు, పాలపర్తి జ్యోతిష్మతి, డీవీఎం సత్యనారాయణ, జాగర్లమూడి ప్రతాప్, లక్కరాజు శ్రీనివాసరావు కవిసమ్మేళనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ

కారంచేడు: మండలంలోని స్వర్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన కేళం రామాకోటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతిలో మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు కేళం రామ్మోహనరావు మాట్లాడుతూ పిల్లలను ప్రోత్సహించేందుకే కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎంవీ సుబ్బారావు, సర్పంచ్ మోటాని మధుసూదన రావు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

అదుపుతప్పి కారు బోల్తా



అద్దంకి: కారు అదుపుతప్పి బోల్తా కొట్టిన ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు హైదరాబాద్ నుంచి నెల్లూరు వెళ్తున్న కారు అద్దంకి-నార్కెట్‌పల్లి నామ్ రహదారిపై ఉన్న చక్రాయపాలెం గ్రామం సమీపంలోకి రాగానే అదుపుతప్పి బోల్తా కొట్టి పొలాల్లోకి దూసుకెళ్లింది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మదినిండా మువ్వన్నెల జెండా

- ఘనంగా 75వ గణతంత్ర దిన వేడుకలు
- వాడవాడలా ఎగిరిన మూడు రంగులజెండా
- ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు, యువత, నాయకులు



కొడవలివారిపాలెంలో భారతదేశ మ్యాప్ ఆకృతిలో విద్యార్థులు



గణతంత్ర దినోత్సవంలో విద్యార్థులతో సమన్వయకర్త హనిమిరెడ్డి

అద్దంకి/బల్లికురవ/జే.పంగులూరు/మేదరమెట్ల/అద్దంకి రూరల్: భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటాం. ఈసందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, రాజకీయ నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థలు మూడు రంగుల జెండాను శుక్రవారం ఎగురవేశారు. అద్దంకిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతదేశానికి దశా దిశా నిర్దేశం రాజ్యాంగం ద్వారా సిద్ధించిందన్నారు. మేధావులు అందించిన రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్‌లు పద్మేష్, అనంతలక్ష్మీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధకృష్ణమూర్తి, వార్డు కౌన్సిలర్‌లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అద్దంకి కోర్టు ఆవరణలో గణతంత్ర దినోత్సవంలో సీనియర్ సీనియర్ సివిల్ జడ్జి బాబు నాయక్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జీవి సుబ్బారెడ్డి, ఎంపీడీవో కార్యాలయం, స్థానిక పోలీస్ స్టేషన్, పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు.

సంతమాగులూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జెండా ఆవిష్కరించారు. బాలబాలికలు జాతీయ గీతాలను ఆలపించారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు, చాకెట్లు పంచిపెట్టారు.

బల్లికురవ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె రవిబాబు, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో-2 కె. రమేష్‌బాబు, ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కె.హనుమంతరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ అనిల్ కుమార్, కేజీబీవీలో ప్రిన్సిపల్ కె. సరళకుమారి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వీ. వేమన, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ శ్రీనివాసరావు, హెచ్‌ఎం, సచివాలయాల వద్ద పతాకావిష్కరణతో చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. రిపబ్లిక్ దినోత్సవ ఆవశ్యకతను తెలియజేశారు. ఈసందర్భంగా జరిగిన వివిధ ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందించారు.

75వ గణతంత్ర వేడుకల సందర్భంగా కొరిశపాడు మండల తహశీల్దార్ సుశీల మండల కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. మేదరమెట్ల, బొద్దువానిపాలెం సర్పంచ్‌లు బొనిగల ఎలిశమ్మ, నేరెళ్ల సుబ్బయ్య వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు.

జే.పంగులూరు మండల పరిధిలో తహశీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ పద్మావతి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తేళ్ల నాగమ్మ, జెడ్పీటీసీ రాయిణి ప్రమీళ, సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం రామారావు, కొప్పెరపాడు ఎంపీటీసీ సభ్యులు నూకతోటి సింధూర అజిల్ కుమార్, పంగులూరు ఎంపీటీసీ నూతలపాటి రాములు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

రెపరెపలాడిన జాతీయ జెండా..

చినగంజాం/మార్టూరు/కారంచేడు/యద్దనపూడి: 75వ గణతంత్ర వేడుకల సందర్భంగా జాతీయ జెండా రెపరెపలాడింది. ఇంకొల్లు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పీ బ్రహ్మయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆర్‌ఎం రాజ్యలక్ష్మి, ఎంపీపీ బండారు అనూష రాజ్‌కుమార్, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, ఏపీఓ రేణుక, ఎంపీటీసీ రావి పేరయ్య, చిట్టిబాబు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు, ఎంఈఓ, జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ ఎస్‌కే నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో , వన్యప్రాణ దాత, సోషల్ వర్కర్, సంఘ సంస్కర్త షేక్ దాదా హుస్సేన్‌ను పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు.

యద్దనపూడి తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఈఓఆర్డీ శ్రీనివాసరావు, పీహెచ్‌సీలో వైద్యాధికారి శ్రీహర్ష, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నాగశ్రీను, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ-2 గోపి, గన్నవరంలో జెడ్పీటీసీ చుండి లక్ష్మీనారాయణమ్మ, జాగర్లమూడిలో బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

చినగంజాం మండలంలోని మున్నంవారిపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తమ దేశభక్తిని చాటుకున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ వేషధారణలో 3వ తరగతి విద్యార్థి పెదకత్తుల ఆనంద్ విశేషంగా ఆకర్షించారు. అదే విధంగా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న కవల చిన్నారులు హర్షిణి, హరిణిలు జాతీయ జెండా చేత ధరించి ఆకర్షించారు.

మార్టూరు ఎంపీడీవోలో ఎంపీడీవో జీ నితిన్, పంచాయితీ కార్యాలయం ఆవరణలో కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రూత్ మెర్సీ జాయ్ జంగా ఆవిష్కరణ చేయగా మార్టూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి పంపిణీ చేశారు. దాతల సాయంతో కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల బాపయ్య చౌదరి ఆవిష్కరించారు. స్థానిక రాయల్ విద్యా సంస్థల ఆవరణలో డైరెక్టర్ పేరం రవీంద్రబాబు, కె. మధుబాబుల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు.

పర్చూరులో కోర్టు భవనముల సముదాయంలో జూనియర్ సివిల్ జడ్జి శాంతి జాతీయ జెండా ఆవిష్కరించి న్యాయవాదులకు స్వీట్లు అందజేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సంధ్యశ్రీ జాతీయ జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంచిపెట్టగా, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రద్యుమ్నకుమార్, ఎంపీపీ మేకా ఆనందకుమారి, ఎంఈఓ వెంకటరామయ్య త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. పర్చూరులోని శాతవాహన హైస్కూల్‌లో కరస్పాండెంట్ తేళ్ల రాము జెండా ఆవిష్కరించగా, ఆక్స్‌ఫర్డ్, శారద, ఎస్ఎఫ్ఎస్ పాఠశాలల్లో గణతంత్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేతాజీ వృద్ధాశ్రమంలో 25 మంది దుప్పట్లు పంపిణీ చేశారు.

చినగంజాం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పీ పార్వతి, మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వేణు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కే సురేష్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ బీ అజయ్ బాబులు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. కన్యకా పరమేశ్వరీ మందిరంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

మండల కేంద్రమైన కారంచేడు తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దారు ఎస్ వెంకటరత్నం, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ పీ లక్ష్మీనారాయణ, ఎమ్మార్సీలో ఎంఈఓలు ఎంవీ సత్యన్నారాయణ, ఎం వెంకటేశ్వర్లు, పీహెచ్‌సీ వద్ద డాక్టర్ ఉషలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, జెడ్పీటీసీ యార్లగడ్డ రజనీశ్రీనివాసరావు, ముల్లా నూర్ అహ్మద్, దండా చౌదరిబాబులు పాల్గొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ ఎం శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కొడవలివారిపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భరత మాత వేషధారణలు ఆకట్టుకున్నాయి.

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి..

వేటపాలెం/చీరాల రూరల్/చీరాల అర్బన్/చీరాల టౌన్ : ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 75వ గణతంత్ర దిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. అనంతరం ప్రతిభ కనబరచిన సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించారు. మున్సిపాలిటీలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్, అగ్నిమాపక కేంద్రం, ఆర్టీసీ, రైల్వేస్టేషన్, వార్డు సచివాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు.

వేటపాలెం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ అశోక్‌వర్ధన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ప్రిన్సిపాల్ ఎం వేణు గోపాలరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఐసీడీఎస్ కార్యాలయం ప్రాంగణంలో ఏసీడీపీఓ ఎం సుచరిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

చీరాల కోర్టు భవన ప్రాంగణంలో శుక్రవారం 75వ గణతంత్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఎం. సుధ ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్. రెహానా, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నరహరి శ్రీనివాసరావు, న్యాయవాద సంఘం అధ్యక్షుడు గౌరవ రమేష్‌బాబు, న్యాయవాదులు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు. స్థానిక ఎస్ఆర్అండ్‌పిఎం హైస్కూలు క్రీడా ప్రాంగణంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఎస్ఆర్ అండ్‌పిఎం హైస్కూలు చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కాలేజీలో చుక్కా శామ్యూల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



పర్చూరు కోర్టులో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి శాంతి



వేటపాలెంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ అశోక్‌వర్ధన్



చీరాలలో ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కరణం, ఆర్డీవో



జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కరణం



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న హనిమిరెడ్డి



సంతమాగులూరులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో



కొరిశపాడులో వందనం చేస్తున్న తహశీల్దార్



మున్నంవారిపాలెంలో జాతీయ జెండాను చేత ధరించిన కవలలు హర్షిణి, హరిణి



చినగంజాంలో జెండా వందనం చేస్తున్న అధికారులు



తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ పద్మావతి



ఇంకొల్లు పోలీసు స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న ఎస్ఐ, సిబ్బంది



యద్దనపూడిలో జెండా వందనం చేస్తున్న ఈఓఆర్డీ శ్రీనివాసరావు



బల్లికురవలో పతాకావిష్కరణలో పాల్గొన్న ఎంపీడీవో, ఎంపీపీ



మార్టూరులో రిపబ్లిక్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

ఉత్తమ సేవకులకు ప్రశంసలు



డీఆర్‌వో చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న బల్లికురవ తహశీల్దార్



ఎమ్మెల్యే బలరాం, డీఆర్వో చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కొప్పరపాడు వీఆర్‌వో



జెడ్పీచైర్మన్ వెంకాయమ్మ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకుంటున్న రమణమూర్తి

యద్దనపూడి: ఉత్తమ సేవలు అందించినందుకు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలు శాఖలకు చెందిన ఉద్యోగులు జిల్లా కలెక్టర్ పి. రంజిత్‌బాషా, జేసీ శ్రీధర్, ఎమ్మెల్యే కోన రఘుపతి చేతుల మీదుగా బాపట్లలో ప్రశంసపత్రాలు అందుకున్నారు. యద్దనపూడి మండలంలో ఎస్‌ఆర్‌ఈజీఎస్ ఏపీఓ రమేష్‌బాబు, ఏపీఎం వెంకట్రావు, ఇంజనీరింగ్ కన్సల్ట్ రవికుమార్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ నాయుడు వినయ్‌దత్త కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. తనుబొద్దివారిపాలెం ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఎమ్. శ్రీనివాసరావు ఎన్ఆర్‌జీఎస్ పీడీ అర్జున్‌రావు, వెలుగు సీసీ వై.జయరామిరెడ్డి డీఆర్‌డీఏ పీడీ సీహెచ్ కృష్ణ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు. పూనూరు జిల్లా పరిషత్ హైస్కూల్ రికార్డ్ అసిస్టెంట్ దామరాజు లీలావెంకట రమణమూర్తి జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతులమీద ప్రశంస పత్రాలు అందుకున్నారు.

మేదరమెట్ల: బాపట్లలో నిర్వహించిన పురస్కారాల కార్యక్రమంలో ఉత్తమ ఎంపీడీవోగా సురేష్‌బాబు, ఉత్తమ వీఓఏగా ధర్మవరపు రత్నకుమారిని ఎంపికచేసి వారికి అవార్డులను అధికారులు అందజేశారు.

బల్లికురవ: బాపట్లలో జరిగిన వేడుకల్లో డీఆర్‌వో వెంకటరమణ చేతుల మీదుగా తహశీల్దార్ కె. రవిబాబు, కొప్పరపాడు వీఆర్‌వో వై శ్రీనివాసరావు చీరాలలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, ఆర్డీవో సరోజిని చేతుల మీదుగా వీఆర్‌వో ప్రశంస పత్రం అందుకున్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా అబ్దుల్ రషీద్

అద్దంకి రూరల్: అద్దంకి మున్సిపల్ కమిషనర్‌గా అబ్దుల్ రషీద్‌ను నియమించినట్లు శుక్రవారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రషీద్ నూజివీడు నుంచి ఇక్కడకు బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేసిన శ్రీనివాసరావు రామచంద్రాపురం బదిలీపై వెళ్లారు.

చీరాల మున్సిపల్ కమిషనర్ బదిలీ

చీరాల అర్బన్: చీరాల మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి బదిలీ అయ్యారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం జరిగిన బదిలీలలో భాగంగా ఆయన బాపట్ల మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రేపల్లె మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న బి.విజయసారథి చీరాల మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

పేద ప్రజలకు అండగా వైఎస్సార్ సీపీ

సంతమాగులూరు (అద్దంకి రూరల్): పేదప్రజలకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మిన్నెకల్లు గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూములు పొందిన లబ్ధిదారులకు శాశ్వత హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మళ్లీ సంక్షేమ పథకాలు అందాలంటే రాష్ట్రంలో సీఎంగా జగనన్నే రావాలన్నారు. ఇందుకు మనమందరం కలిసి అద్దంకిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసే విధంగా పనిచేయాలని ఆయన కోరారు. ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్, మాజీ చైర్మన్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



హక్కు పత్రాలు అందజేస్తున్న హనిమిరెడ్డి